Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Saturday, 9-10-1943 No. 159

315790

రోమునకు 80 మైళ్లదూరంలో మిత్రసేనలు

నగరాన్ని సంరక్షింప జర్మనుల సంకల్పం

ఉత్తరఆఫ్రికా, అక్టోబరు 8:—

జెనరలు క్లార్కు-మార్కుగారి పంచమసైన్యం కాపవానగరాన్ని స్వాధీనపరచుకొనినదనియు, మిత్రసేనలు రోమునగరానికి 80 మైళ్లదూరములో నున్నవనియు అధికార ప్రకటన గావింపబడెను.

కాపువాను మిత్రసేనలు ఆక్రమించెనని ఆల్జీర్సులేడియో ప్రకటించెను.

అమెరికను పంచమసైన్యం వాల్టర్నోనదీ ప్రాంత యుద్ధరంగంలో ముందంజవేయుచునేయున్నది. కాపువాను ఆక్రమించెను ఈ యుద్ధరంగంలో జర్మనులకు కాపువా అనేది చాలా మంచి ఆయువుపట్టు.

రోమునగరమునకు 81 మైళ్లదూరంలో మిత్రసేనలు

అమెరికను పంచమసైన్యం ఇప్పుడు రోము నగరమునకు 81 మైళ్లదూరంలో ఉన్నది. వాల్టర్నోనదిని దాటుటకు వీలైన రేవు స్థలములు అమెరికనుసేనకు వశమైయున్నవి. వాల్టర్నోనదికి అద్దరిని అనగా ఉత్తరతీరమున, నేపిల్సు-రోము రస్తామీదనున్న కాపువా అమెరికనుసేన వశమైయున్నది. నేపిల్సుకు 19 మైళ్లు ఉత్తరంగా కాపువా కలదు. కాపువాదగ్గరనుంచి రెండు రోడ్లు రోమునగరానికి పోవుచున్నది. రోమునకు పోయే రైలుమార్గంమీద కాపువా పట్టణం కలదు. గట్టా అను రేవుకు పోయే శాఖా రైలుమార్గంకూడా కాపువానుంచి పోవుచున్నది. ఆశాఖా రైలుమార్గం కొలది మైళ్లవరకే వ్యాపించియున్నది. కాపువాను అమెరికను పంచమసైన్యం ఆక్రమించుటవల్ల వాల్టర్నోనది ఉత్తరతీరమంతయును మిత్రసేనల వశముకాగలదు.

బ్రిటిష్ అష్టమసైన్యం ఆక్రమించిన ప్రదేశములు

బ్రిటిషుసేన (1) గ్రాజనిస్, (2) కాన్సిల్లో ఆర్నోను, (3) కాసిక్‌వాల్టర్నో, (4) సాన్‌మారియా కాపువావెరీ అను పట్టణములలో ప్రవేశించెనని ఆల్జీర్సులోని అమెరికను రేడియోలో ప్రకటింపబడెను.

కాసిక్‌వాల్టర్నో దుర్గమును బ్రిటిషు సేనలు పట్టుకొనెను, వాల్టర్నో నదీ ముఖద్వారమునద్ద బ్రిటిషుసేన చేరియున్నది. నదీముఖద్వారంనుంచి ఎనుమగా 10 మైళ్లు వెళ్లితే, గ్రాజనిస్ అనే పట్టణం కలదు. వాల్టర్నోనదీ ముఖద్వారంనుంచి 5 మైళ్లు ఎనుమగాపోతే, కాన్సెల్లో ఆర్నోడు అనే పట్టణం కలదు. ఇది కాసిక్‌వాల్టర్నో సన్నా గ్రాజనిస్‌కున్న మధ్య ఉన్నది

నేపిల్సు - రోమురస్తామీద దేశమధ్యంలో "సానిటామేరియా కాపువావెరీ" కలదు. కాపువాకు ఇది 5 మైళ్లు దక్షిణంగా ఉన్నది.

బైఫెర్నోనదివద్ద బ్రిటిషుసైన్యం

బ్రిటిషు అష్టమసైన్యం బైఫెర్నో నదీ తీరం వెంట విస్తరించి పోరాడుచున్నది ఇచటి బ్రిటిషుసేనకు సహాయంగా కొత్త బ్రిటిషుసేనలు మరికొన్ని వచ్చిచేరినట్లుగా ఫ్రాన్సులోని జర్మను అధికారంక్రింద ఉన్న విచీరేడియో ప్రకటించెను. బ్రిటిషు యుద్ధనౌకలుకూడా సముద్రతీరమునుండి ఫిరంగులను కాల్చుచు మెట్టసేనలకు సహాయముగా యుద్ధము చేయుచున్నవనియు, బ్రిటిషు వారివి 2 డివిజనులకాల్బలసైన్యంపై ఫెర్నో నదీతీర ప్రాంతంలో యుద్ధం చేయుచున్నవనియు విచీరేడియో ప్రకటించెను.

ఈ యుద్ధరంగంలో వర్షం అపరిమితంగా కురియుచున్నది.

జర్మనుసైన్యం వాల్టర్నోవద్ద పోరాడునా?

వాల్టర్నోనది ఉత్తర తీరమున కూడా జర్మనుసేనలు స్థిరంగా నిలువబడి పెద్ద యుద్ధం చేయునని తోరుటలేదు. కాని, ఆ నది కొంతవరకు మిత్రసేనల పురోగమనమును నిరోధించగలదనిన్ని అనటి పర్వతపంక్తులు జర్మనుసేనలకు కొంతవరకు రక్షణ స్థానములుగా నుండగలవనిన్ని జర్మను సేనానియగు కిస్సెలింగు భావించుచున్నాడు. ఇచట 8 జర్మను డివిజనుల సేనకలదు. ఇంతవరకును, కిస్సెలింగుగారి జర్మనుసేన ఇటలీలో దక్షిణమునుండి ఉత్తరమునకు 250 మైళ్లు వెనుకకు పారిపోయివచ్చినది రోమునగరము పైనను కాపాడుకొనుటకై కిస్సెలింగుగారు నిర్ణయించియున్నారు. జర్మనీనుంచి ఇటలీలోనికి క్రొత్త జర్మను సేనలు బ్రెన్నరు కనుమగుండా ప్రవాహంగా వచ్చుచున్నవి.

రోమునగర రక్షణ సన్నాహములు

రోము నగరమునకు సమీపంలో గాల్బియానో అనే నదికలదు. ఇది వాల్టర్నోనదికి 17 మైళ్లు ఉత్తరంగా ఉన్నది. గాల్బియానో నదీతీరమున జర్మను సేనలు నిలువబడి రోము నగర రక్షణార్థమై యుద్ధము చేయవచ్చును. ఆకాశం మబ్బుపట్టి ఇచట వర్షములు అమితంగా కురియుచుండుటవల్ల జర్మను విమానాల సంచలనానికిగాని, జర్మను టాంకు దళాల సంచలనానికిగాని యుద్ధరంగం అనుకూలంగాలేదు.

అక్టోబరు 6 తేదిని మెస్ట్రి మీద మిత్ర విమానాలు దాడివెడలెను. అప్పుడు జర్మను విమానాలు ఎదిరించి పోరాడెను. 13 జర్మను విమానాలు పడగొట్టబడెను. మిత్ర విమానాలు 4 కన్పించుటలేదు,

జర్మనులు పోవునని నిర్బంధించారా?

రోమునగర వీధులలో యుద్ధం జరుగవచ్చునను భయం

లండను, అక్టోబరు 8:—

క్రైస్తవ మతగురువగు పోపు యింకను స్వేచ్ఛగ కులాసాగా నున్నారని రూడిగ తెలియుచున్నదని రాయిటరు రాజకీయ విలేఖరి తెలిపెను. విదేశాలందున్న తన ప్రతినిధులకాతడు తాకీదులు రహస్యంగా పంపెననియు, తన స్వాతంత్ర్యానికి భంగం కలిగినపుడు అవి విప్పివాటిలో సూచింపబడినట్లు చేయమని అతను కోరినట్లు తెలియుచున్నది.

జర్మనుల వాదం

జూరిచి, అక్టోబరు 6:—

రోమునగరాన్ని మిత్రమండలి సేనలు ముట్టడిచేసినచో వీధులలో యుద్ధం జరుగును కాపున అక్కడున్న పోపుగారిని భద్రత కొరకై ఉత్తర ఇటలీలోనున్న ఒకనగరానికి జర్మనులు మార్చనున్నారని ఇటలీనుండి వచ్చినవార్తలు తెలుపుచున్నవి. పోపురక్షణ బాధ్యతను తాము వహించినట్లు, ప్రాణానికి లెగించి వారు రోమునగరంలో నుండుట తాము సహించమనియు జర్మనులు తెల్పుచున్నారు.

ఈ వార్తల ప్రకారం రోము నగరాన్ని చివరవరకు రక్షించే ఉద్దేశం, వారికున్నట్లు స్పష్టమగుచున్నది.

పోపుగారికి జర్మను లెట్టి ఒత్తిడి కలిగించలేదు గాని, వారిని కాకలికు మతస్తులు కూడరాదను నిషేధం అమలుపరచునంతవరకు. ఈ వివాదాలు సాగుతూనే వుంటాయి. జర్మను అధికార ప్రతినిధులు పోపుగారిని చూడబోయినపుడు, తాను జర్మనుల ఖైదీగా నున్నట్లు ప్రకటించకుండుటకు కారణం ఎక్కువ రక్తపాతం వారింపుట కేనని, పోపుగారు చెప్పినట్లు తెలియుచున్నది. వాటికను నగరాన్ని సైన్యంతో రక్షించకుండా విడువలేమని జర్మనులు చెప్పిరి.

బెంగాలుక్షామం: గవర్నరు సమీక్ష

ప్రభుత్వోద్యోగులందరు క్షామనివారణ కార్యము లొనర్పవలెనను ఉత్తరువు

కొత్తపంటతో క్లిష్టత తొలగునను విశ్వాసం

కలకత్తా, అక్టోబరు 8:—

రేడియోద్వారా బ్రాడ్‌కాస్టు గావించుచు బెంగాలు ఆహార స్థితి విషయమై గవర్నరు సర్ థామస్ రూథర్‌ఫర్డుగారు రిట్లు చెప్పిరి:—

నెలరోజులక్రిందట గవర్నరు వుద్యోగమును స్వీకరించినది మొదలు స్థితిగతులన్నిటిని తెలిసికొంటిని. రాష్ట్రమునంతటి దుస్థితిని కళ్లారచూచితిని. రాష్ట్రీయ గవర్నరు నగుటచే స్థితిగతులన్నిటిని తెలుపుట నా ధర్మము. రాజకీయ పత్రికలు తమ వివాదములను కట్టిపెట్టవలెను. వర్తకులు సరసమైన ధరలకు ఆహారధాన్యములను అమ్మవలెను. అదనపు ధాన్యముకల గ్రామస్థులు ధాన్యము దాచక దానిని అమ్మవలెను.

రాష్ట్రముయొక్క ఆహారస్థితి

బెంగాలు ప్రజలజీవికకు నెలకు 6,51,000 టన్నుల బియ్యము కావలెను. బియ్యము ఎగుమతులవల్లను, గాలివాన వరదలవల్ల పంటలు నష్టమగుటవల్లను 7 వారములు బియ్యము తక్కువయ్యెను. గత మే జూన్‌లో పుష్కలమైన లెక్కలవల్ల 'ఆస్' పంటవచ్చువరకు రాష్ట్రములో ధాన్యము చాలదని తెలియవచ్చెను. రాష్ట్రమునందలి లోటు తొలగించుటకు వర్తకులును, ప్రభుత్వమువారును చెలుపలినుండి ధాన్యము తెప్పించిరి. వర్తకులెంత తెప్పించిరో తెలియదుగాని, ప్రభుత్వమువారు గత సెప్టెంబరునుండి మార్చివరకు 4, 15,000 టన్నుల బియ్యము తెప్పించిరి. ఈ ధాన్యము దొంగ మార్కెటులోనికి వెళ్లలేదు. ప్రభుత్వం వారు తెప్పించిన ధాన్యంలో చాలాభాగము కలకత్తా ప్రజలకును ముఖ్య సర్వీసులకును వినియోగింపబడెను. ఇటీవల చాల ధాన్యము జిల్లాలకుగూడ పంపబడెను. జిల్లాలకు త్వరత్వరగా ధాన్యము పంపుటకు సర్వప్రయత్నములు చేయుచున్నాము. రాబోవు మూడుమాసములలో చెలుపలినుండి 2,50,000 టన్నుల ఆహార ధాన్యములు తెప్పించుచో మన కష్టములు గట్టెక్కునని ఆశించుచున్నాను. ఈ ధాన్యము తెప్పించు అవకాశమున్నట్లు కనబడుచున్నది, వీనిలో బియ్యము 70 వేల టన్నులు. కనుక మీలో చాలమంది యితర ధాన్యములతో తృప్తి జెందవలసియుండును. 'ఆస్' పంట మూలకముగా 18 లక్షల టన్నుల బియ్యము చేకూరును. రయితులు తమవద్దనున్న అదనపు ధాన్యమంతయు అమ్మునట్లు చేయుచో 'ఆమన్' బియ్యము వచ్చువరకు యిబ్బంది యుండదు. అప్పుడు మన యిబ్బందులు తొలగునని ఆశించుచున్నాను. రయితులు తమ అదనపు ధాన్యమంతటిని అమ్మునట్లు చేయుటకు సర్వ ప్రయత్నములు చేయవలసియున్నది. ఇందు విషయమై జిల్లా అధికారులకు నేను కఠిన ఉత్తరువులు జారీచేసియున్నాను. గొప్పవారని చూడక, అవసరమగుచో ధాన్యమును అధికారులు వశపరుచుకొనవలెనని నేను ఉత్తరువులు చేసియున్నాను. కలకత్తా పోలీసుకమిషనరుకు గూడ యిట్టి ఉత్తరువులే గావింపబడినవి.

విపరీత ధరలు

24 పరగణాలలోను, మిడ్నాపూరులోను ప్రతికొట్టులోను బియ్యము యితర ధాన్యములున్నవి. కాని ధరలు విపరీతముగా నుండుటవల్ల సాధారణప్రజలు కొనలేకుండనున్నారు. ప్రభుత్వంవారు 20 రూపాయల కంట్రోలు ధరలకు కొనుచున్నను వర్తకులు అంతకంటె చాలా యెక్కువ ధరలు కోరుచున్నారు. రాష్ట్రప్రజల దుస్థితి కిదియే కారణము. ఈ పాపమును మాన్పుట కేదో ప్రతిక్రియలు చూడవలసియున్నది.

ప్రభుత్వసహాయము

కలకత్తాలోను, ఇతర ప్రదేశములలోను ప్రజల దుస్థితి తొలగించుటకు ప్రభుత్వమువారెంతయో చేయుచున్నారు. ఎన్నిచేసినను ప్రజలకు రోజుకు ఒక భోజనము మాత్రమే లభించుచున్నది. ప్రభుత్వ సహాయము పొందుచుండినవారు సెప్టెంబరు ఆఖరన 10 లక్షలుండిరి. ఇప్పుడింకా యెక్కువ యుండియుండవచ్చును. దుస్థితి హెచ్చుగానున్న ప్రాంతములలో ఫామిన్‌కోడ్డులు అమలుచేయవలెనని కోరుచున్నారు. కాని యిట్లు చేయుటకు చాలా యిబ్బందులు కలవు. ప్రభుత్వమువారు అతి గడ్డుసమస్య నెదుర్కొనవలసినవారైరి. ప్రభుత్వోద్దేశములను సమ్మె చేయు పట్టణ, గ్రామ ప్రజలనెదుర్కొనవలసినవారైరి. ప్రభుత్వమువారు తప్పులుచేసియుండవచ్చును. కాని పత్రికలలోను, ఉపన్యాసములలోను గావింపబడిన విమర్శలవల్ల ప్రభుత్వమువారిస్థితి మరింత కష్టమయ్యెను. బెంగాలునందలి రాజకీయ వివాదములు యితరరాష్ట్రములలో బెంగాలుకు చాలా హాని కలుగజేసెను.

ఆకలి మరణములు

మూడు మాసములనుండియు ఆకలి బాధచే చాలమంది మరణించుచున్నారు. కాని వీరిలో చాలాభాగము బిచ్చగాండ్రు, బంధువులపై ఆధారపడువారునైయున్నారు. తరువాత భూమిలేని బీదలకుగూడ యిట్టి దురవస్థ సంప్రాప్తమయ్యెను. ఈ దుస్థితి యందు అధికారులకు తోడ్పడుట అందరి కర్తవ్యమై యున్నది.

ఇట్టి దుస్థితిలో సైతము ఆశాజ్యోతి లేకపోలేదు. భారతదేశ సానుభూతి, సామ్రాజ్య సానుభూతి బెంగాలు పైపు మరలినది. ఈ సానుభూతి కార్యరూపము దాల్చుచున్నది. కాని మనకు గల నైతిక శక్తిని వస్తు జాలమును బాగుగా ఉపయోగించుకొని, దుస్థితిని తొలగింపప్రయత్నింపవలెను గాని, రాజకీయ వివాదములతో ప్రాద్దు బుచ్చరాదని వారాశింతురు. కనుక ఈ దుస్థితిని తొలగించుటకు అందరు ప్రభుత్వమునకు సహాయము చేయవలెనని యిందు యీలకముగా నేను కోరుచున్నాను.

కలకత్తాలో 78 మరణములు

కలకత్తా, అక్టోబరు 8:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 135 మంది క్షుధార్తులు చేర్చుకొనబడిరి. నిన్న ఆసుపత్రులలో 78 మరణించిరి. 91 రిని పంపివేసిరి. అని బెంగాలు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

అమెరికాలో రష్యాపై ప్రతికూలప్రచారం

సోవియటుపత్రిక విమర్శ

మాస్కో, అక్టోబరు 8:—

"అమెరికాలో కొన్ని పత్రికలు సోవియటు రష్యాపై సాగిస్తున్న ప్రతికూలప్రచారా"న్ని ఖండిస్తూ "వార్ అండ్ వర్కింగ్‌క్లాస్" అను పత్రిక వ్రాసింది.

అమెరికాప్రభుత్వం సోవియటు ప్రభుత్వంతో అన్యోన్యత పెంపొందించుకొనుచు సహకారభావంతో వ్యవహరించుటకు గావించుచున్నప్రయత్నాలకు ఈప్రచారంఎంతో ఖేదం వుంది. అయినా, అమెరికాలో విశేషం పలుకుబడిగల కొందరు ధనికవర్గాలతో నీ పత్రికలకు గల సన్నిహిత సంబంధంవలన వానిప్రచారాన్నితృణీకరించడానికివీలులేదు

జర్మను సంధిసూచనలు

స్టాకుహోం, అక్టోబరు 8:—

రష్యా అంతా పూర్తిగా విడిచిపెట్టేటరుతువై జర్మనీ సంధిసూచనలు గావించినదని రష్యా నిరాకరించిందని సూస్కోవార్తా పోమ్సు డిమోక్రాటు పత్రికలో పెద్ద శీర్షికలతో ప్రకటింపబడింది. రష్యా ప్రతిసూచనలు గావించి, జర్మనీ ఆక్రమించిన దేశాలన్ని ఖాళీచేసి హిట్లరును ఒప్పగించాలని కోరింది.

1939 ఫిబ్రవరిలో రిబెన్‌ట్రాపు గారు గావించిన రష్యా జర్మనీ అనాక్రమణ ఒడంబడికలో సూచించిన గీతవరకు జర్మనులు ఉపసంహరించుకొన్న పిదప సంధి రాయబారాలు జరగాలనియు, అంతవరకు యుద్ధం నిలపాలనియు, జపాను మధ్యవర్తిత్వంతో సంధి కుదుర్చుకోవాలనియు జర్మనులు సూచించిరట. రష్యా యీసూచనలు నిరాకరించిన పిమ్మటనె ప్రత్యేక సంధి యత్నాలేమి చేయలేదని రిబెన్‌ట్రాపు గారు యిటీవల ఉపన్యాసంలో నుడివిరి.

తూర్పున (అంటే రష్యాతో) సంధి యత్నాలు విఫలమయిన పిమ్మటనే పడమటి రాజ్యాలతో మాడ్రిడు లిస్బనులందు రాయబారాలు సాగుతున్నవని బెర్లిను నివాసులు తెల్పుచున్నట్లు ఆ పత్రిక వ్రాసెను.

క్షామము: మహాత్మునివ్యాసం

ప్రకటించవలెనని సర్ రాకూరుదాసు సూచన

ఢిల్లీ, అక్టోబరు 7:— మహాత్ముడుచేసిన ఈ విజ్ఞాపనమును భారతీయుల గమనమునకు తెచ్చుచో యితరవిధములైన ప్రచారములవల్ల చేకూరని ప్రయోజనం కలుగును. ప్రభుత్వమువారు ప్రతిపక్షకు చూచుకొనక గాంధిమహాత్ముడుచేసిన ఈమహత్తరమైన విజ్ఞాపనమును ప్రచుంతురని ఆశించుచున్నాను. భారత దేశమునందలి పత్రికలన్నియు ఈ విజ్ఞాపనమును ప్రచురింపవలెను. ఈ విజ్ఞాపనమును సంపూర్ణముగా ఆంగ్ల దేశమునకును, అమెరికాకును తంతిద్వారా పంపినయెడల యుద్ధ ప్రయత్నము విషయమై మహాత్ముని నైఖరి గూర్చి ఆ దేశములలో యేర్పడిన దురభిప్రాయములు, అపోహలు తొలగుటకు అవకాశము కలుగును. భారతదేశములో నిట్టి దుస్థితి యేర్పడునని అప్పుడే మహాత్ముడు గ్రహించెనని ఆ వ్యాసమువల్ల స్పష్టమగుచున్నది.

శాశ్వతమైన యేర్పాట్లకు సూచన

ఆహారసమస్యను శాశ్వతముగా పరిష్కరించు సందర్భమున నేను యిరువురు ప్రభుత్వాధికారుల నివేదికలను ఉల్లేఖింతును. ఇప్పుడు దేశములో నేర్పడిన దుస్థితికి కారణమేమో ఈ నివేదికలవలన స్పష్టము కాగలదు. భారతదేశములో 100 కి 89 మందికి బలకరమైన ఆహారము కలదనియు, 41 మందికి పుష్టికరమైన ఆహారము చాలదనియు, 20 మందికి బలకరమైన ఆహారము బొత్తిగా

(4 వ పేజీ చూడుడు)

ఇతరరాజ్యాలలో అమెరికా నిర్మించిన విమానాశ్రయాలు

యుద్ధానంతరంకూడ అమెరికా స్వాధీనంలో ఉండవలెను

వాషింగుటను, అక్టోబరు 8:—

ప్రపంచంలోని వివిధ యుద్ధరంగాలను చూచివచ్చిన 5 మంది సెనేటుసభ్యులు తమ నివేదికలో ముఖ్యమగుసూచనలు గావించిరి. వీటి చర్చజరుగ నేడు సెనేటుసభ రహస్యసమావేశం జరిగినది.

ప్రపంచం యుద్ధరంగాలన్ని చూచి తిరిగివచ్చిన 5 గురు సెనెటరులు సమిష్టి ప్రకటనయందు సంగ్రహంగా యిట్లు సూచించిరి:—

"జాతీయ దృక్పథం స్పష్టంగా యుండాలి మన సైనిక రాజకీయ వ్యాపార ప్రతినిధులు కలసి విదేశాలలో పనిచేయాలి. వీరికి ఈపనులకు తగినట్లు అంతర్జాతీయ హోదా యుండవలెను.

"విదేశాలందు మనం నిర్మించిన విమానాశ్రయాలందు యుద్ధానంతరం మనవిమానాలు దిగే హక్కులు యిపుడు మనకు లేవు. మన భద్రతకు యుద్ధనావలు, సైన్యాలు ఎట్లు అవసరమో, యీ విమానాశ్రయాలు అంత అవసరమే. వర్తకవాణిజ్యాల అభివృద్ధికిగూడ యివి అవసరము. కేబిలు వైరులేను వార్తాహక్కులు అందరికి సమానంగా నుండునట్లు యోచించాలి. అరువు కొలు విధానం ఉభయత్ర ఉండాలి. మధ్యప్రాచ్యంనుండి ఎక్కువచమురు తెప్పించాలి. ఉత్తరాఫ్రికాలో అమెరికా పెట్రోలు ఎక్కువగ సివిలు ప్రజలకు లభించుచున్నది. ముడిరబ్బరు ఉత్పత్తిప్రాచ్యదేశాలలో ఎక్కువ చేయాలి, విదేశాలందు అమెరికా ప్రచారం చాలా సందేహాలు కలిగిస్తున్నది. కావున, సవరించాలి."

సెనేటు రహస్యసమావేశము

అమెరికా సంయుక్త రాష్ట్రముల అత్యున్నత శాసన సభయగు సెనేటు మందిరం తలుపులు గురువారం మూయబడినవి. లోపల రహస్య సమావేశం జరిగినపుడు సభ్యులును, రహస్య ప్రమాణం గైకొన్న 7 గురు గుమాస్తాలు తప్ప యింకెవ్వరులేరు.

సెనేటు సభ్యులు ఐదుగురు ప్రపంచ యుద్ధరంగాలన్నింటిని చూచివచ్చినవారు నివేదికను దాఖలు చేసిరి. దానిపై చర్చ జరిగెను. సభలో పెద్ద భూగోళ ప్రతిమ ఎదురెదురుగ నున్న డిమోక్రాటికు రిపబ్లికు పక్షాలమధ్య నుంచబడెను. గోడకు పెద్ద ప్రపంచపటము గలదు.

సెనెటరు రసెలుగారు మాపువద్ద నిలచి మొదట ఉపన్యసించిరి. వారి తరువాత సెనెటరు లాడ్జిగారు, బ్రూస్టరుగారు చాంప్లరుగార్లు ఉపన్యసించిరి.

విదేశాలందు యుద్ధావసరములకై అమెరికా నిర్మించిన విమానాశ్రయములందు అమెరికావిమానాలు ఎప్పుడూదిగేహక్కులు కోరవలెననియు, సైన్యాలకు ఎక్కువ చమురు ఇంగ్లాండు సప్లయి చేయాలని కోరవలెననియు, విదేశాలందు అమెరికా ప్రభుత్వం చేస్తున్న ప్రచారం పరిశీలించాలనియు, ఆక్రమిత రాజ్యాలకు సహాయం పరిపాలనాధికారం సివిలు ప్రభుత్వానికి గాక మిలిటరీకి ఉండాలనియు, రసెలుగారు కోరినట్లు తెలియుచున్నది.

80 సెనటర్లు హాజరయిరి. 4½ గంటలు చర్చ జరిగెను. రేపు చర్చ బహిరంగంగా జరుగును.

జర్మనీపై విమానదాడి

లండన్, అక్టోబరు 8:—

నిన్నరాత్రి బ్రిటిషు విమానాలు, అమెరికను విమానాలూ, జర్మనీపై తీవ్రమైన విమానదాడి సాగించాయి.

స్టట్‌గార్టుపై బ్రిటిషు విమానాలు బాంబులు వేసినవని జర్మను రేడియో ప్రకటించెను. అమెరికను విమానాలు బ్రెమెన్ నగరంపై బాంబుల వర్షించినవనీ విస్తారమైన నష్టం కలిగినదనీ జర్మను వార్తాసంఘము వెల్లడించినది.

కుటుంబానికి అవసరమైన వస్తువులలో తాతకొకరకం కావాలి. ముత్తవ్వ కింకొకరకం కావాలి. తల్లి, తండ్రికి మూడోరకం కావాలి. పిల్లలకు రోజూ రోజుకీ ఒకరకం కావాలి. కాని వాళ్లందరికి నచ్చిన ఉమ్మడిరకం ఒకటుంది. అది

డాబేకో

No. 3



వివరములకు:—
నహాల్‌చంద్ లాలూచంద్
బారియబిల్డింగు, ఫైధోని, బొంబాయి. * సాదర్ బజార్, ఢిల్లీ

కావలెను

బీమిలిపట్నం మునిసిపాలిటి

త్రాత్కాలికముగా రెండు నెలల వరకు ఆర్హత గలిగిన ఒక శానిటరీ యిన్‌స్పెక్టరు కావలెను. వివరములకు—

జి. రంగయ్య,
కమీషనరు, బీమిలిపట్నం మునిసిపాలిటి.

వేరుశనగ పప్పుకు ఒక సెకండ్ హ్యాండు లేక క్రొత్త ఆయిల్ యెక్కు పెల్లరు కావలెను. పేకర్సు పేరు, ఎన్నాళ్లనుంచి పనిచేస్తున్నది, కెపాసిటీ - యెక్స్ట్రాక్షన్ - ప్రస్తుతం యేస్థితిలో నున్నది, మొదలయిన యావత్తు వివరములతో కనీసపు ధరను తెలియజేయుడు. బాక్సు నెం. 1157 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

నోటీసు

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

S. C. 284/32 E. P. 283/43
E. A. 625/43.

వాది:—కదిరి శ్రీ లక్ష్మీ నరసింహనిధి లిమిటెడ్, కదిరి.

ప్రతివాదులు:—1. మట్టా జగన్నాథం శెట్టి, 2. మట్టా గిరెన్న, 3. మట్టా గట్టన్న.

వాది మిమ్ములను మేజర్లుగా తీర్తా నించి గతించిన M. G. చెన్నకేశవులు మూర్తికి వారసులుగా చేర్చుతూ ఆమలు జరుపు నిమిత్తం మనవులు దాఖలుచేసినాడు సదరు మనవులు మీ తక్షరారుకు గాన 18-10-1943 లు వాయిదా వేయబడినది ఆ రోజున మీరు యీ కోర్టులో పగలు 11 గంటలకు హాజరై మీ తక్షరారు దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

అనంతపురం 6-10-1943 } (సం)టి. చిదంబరయ్య, వాది వక్కీలు.

—:జాతక ఫలములు:—

జనన తేది, జననకాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్యారోగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సంవత్సర కాలపు వారి ఫలములకుగాని రు 1-4-0 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (తణుకు) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు

దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం.

పైఫస్, పైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road.
CALCUTTA.



గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ ద్వాదశి 1943 సం॥ అక్టోబరు 10 ఆదివారం

ఆ॥ ద్వా రా 1-43 ధని ఉ 8-10 శత తె 6-30 దక్షిణం మ 2-52 ల 4-21 కు.

శు॥ త్రయో॥ అక్టోబరు 11 సోమవారల

పో॥ త్ర రా 11-29 పూభా తె 5-1 దక్షిణం ఉ 12-31 ల 2-1 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ ఏకాదశి శనివారము

ఉపసంహరించుకోవాలి

బెంగాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జె. ఆర్. బ్లెయిర్‌గారి రాజీనామాను గురించి 'హితవాద' పత్రికలో ప్రకటించబడిన వార్తను ఆ పత్రికకు అందజేసిన వ్యక్తియొక్క పూరుపేర్లను బయటపెట్టవలసిందిగా మధ్యరాష్ట్రాల ప్రభుత్వంవారు 'హితవాద' పత్రికా సంపాదకులైన శ్రీ ఏ. డి. మణిగారిపైన జారీ చేసిన వుత్తరువును మదరాసు రాష్ట్రీయ పత్రికా సంఘం వారొక్కరేగాదు, వివిధరాష్ట్రాలలోని పత్రికా సంఘాలు, బాధ్యత గల భారతపత్రికలు యావత్తూ నిరసించినవి. సాధారణంగా ప్రభుత్వ పక్షపాతం వహించే ఆంగ్లో-హైందవ పత్రికలు కూడా ఈ సందర్భంలో ప్రభుత్వంవారి చర్యను సమర్థించటానికి పూనుకోలేదంటే మధ్యరాష్ట్రాల ప్రభుత్వంవారి వుత్తరువు ఎంత అసమంజసమైందో చక్కగా బోధపడుతుంది. బ్లెయిర్‌గారు ఇండియన్ సివిల్ సర్వీసు వుద్యోగస్థుడు. బెంగాలు ప్రభుత్వానికి ప్రధాన కార్యదర్శి. స్వదేశంలో వుండే తన బంధుమిత్రులకు రాసిన వుత్తరాలతో అధికారులు అనవసరంగా జోక్యం కలిగించుకున్నారన్న కారణం చొప్పున బ్లెయిర్‌గారు తమ పదవికి రాజీనామా పెట్టినట్టు 'హితవాద' పత్రిక ప్రకటించింది. భారతరక్షణచట్టం 116 (1) నిబంధనకింద పైసమాచారం పత్రికకంపిన వ్యక్తిపేరు తెలపవలసిందని మధ్యరాష్ట్ర ప్రభుత్వం పత్రికా సంపాదకుని పురమాయించింది.

సివిలు సర్వీసు వుద్యోగి రాజీనామాకూ, లేక అతడి రాజీనామాకు గల కారణాలకూ, భారతరక్షణచట్టానికీ గల సంబంధం ఎంతవరకని ఏమాత్రం ఆలోచించినా, మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారింతటి అసందర్భపు వుత్తరువును అమలు పరిచి వుండరు. భారతరక్షణచట్టం ప్రస్తుత యుద్ధ నిర్వహణకూ, ప్రజాసంరక్షణకూ సంబంధించింది. అందులో 116 (1) నిబంధన ప్రత్యేకించి శత్రువుకు సహాయపడేటువంటి వార్తలు, రహస్యవిషయాలు, ప్రతికూలమైన రిపోర్టులు ప్రకటించకూడదని పత్రికా సంపాదకులపైన నిషేధం విధిస్తున్నది: నిజమే. కాని, సివిలు సర్వీసు వుద్యోగి యొక్క రాజీనామాగాని, అతడి రాజీనామాకు గల కారణాలుగాని యుద్ధనిర్వహణకు ఏ విధంగా భంగకరం? ప్రజారక్షణకు ఎట్లా ప్రతిబంధకం? ఇది రహస్య వృత్తాంతం కావచ్చు, కాకపోవచ్చు. కాని, నిరపాయకరమైన ఈ వార్త శత్రువుకు ఏ రూపంగా ఉపకరిస్తుందో మన భావనను శతయోజన విస్తీర్ణంగా పెంచినాకూడా అంతుబట్టదు. ఏనవ్వటికీ పత్రికల భరతం పట్టేందుకు మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారికి భారతరక్షణచట్టమే వాటంగా చేతి కందింది.

ఈ పద్ధతినిబట్టి దేశంలోని తక్కిన శాసనాలు యావత్తూ కట్టగట్టి మూలబెట్టవచ్చు. దేశరక్షణచట్టం వొక్కటే చాలు సమస్త ఆధి, వ్యాధి, గ్రహపీడాపరిహారంగా పని చేయడానికి! ఈ వైఖరినిబట్టి భారతరక్షణచట్టంయొక్క అనంతావరణకిందికి రానిచర్య అంటూవుండనే వుండదు. ఇంతకంటె భారతరక్షణచట్టం యొక్క దుర్వినియోగాన్ని వూహించటానికి సాధ్యం కాదు.

ఒకవేళ మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారి దృష్టిలో 'హితవాద' పత్రిక ప్రకటించిన వృత్తాంతం నిషిద్ధమైనప్పటికీ పత్రికలో ప్రకటించబడిన యావద్విషయాలకూ బాధ్యుడైన పత్రికా సంపాదకుని సంజాయిషీ కోరవచ్చునుగా? దానికి బదులు సదరు వార్తను పంపిన వ్యక్తి ఎవరో తెలియజేయ మనడం ఎంతవరకు సబబు? సంపాదకులు అనేకవిధాల, అనేకులనుంచి వార్తలు సంపాదిస్తూ వుంటారు. తమ కేవిధమైన ప్రమాదంగానీ వాటిల్లదన్న అభయం చొప్పుననే లేఖకులు, సంపాదకులలో సంపూర్ణవిశ్వాసం వుంచి, పత్రికలకు వార్తలంపుతారు. సంపాదకుడు తన పత్రికలో ప్రకటించబడిన వార్తలు నిరాక్షేపణీయాలని నమ్మి ప్రకటిస్తాడు. అవును కాదన్న వివాదం సంపాదకులకూ ప్రభుత్వంవారికి మాత్రమే సంబంధించింది. లేఖకుడికి ఇందులో తావే లేదు. వార్త తెలిపిన వ్యక్తిపేరు బయటపెట్టడంచేత సంపాదకుడు విలేఖరికి విశ్వాసద్రోహం చేసినవాడే గాక, ప్రజావిశ్వాసాన్ని కూడా కోల్పోక తప్పదు. ప్రజాప్రభుత్వం గల ప్రతి దేశంలోనూ పత్రికలు పవిత్రంగా పోషించుకుండే సత్సంప్రదాయాల్లో ఇది వొకటి. మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారు హితవాద పత్రికపై ప్రయోగించిన వుత్తరువు మూలంగా సుప్రసిద్ధమైన ఈ సంప్రదాయాన్ని భంగపరచటానికి యత్నించినవారైనారు.

బ్లెయిరుగారి రాజీనామా వృత్తాంతం హితవాదపత్రిక వొక్కటేకాదు, ఇతరరాష్ట్రాలలోని ఇతర పత్రికలు అనేకం ప్రకటించినవి. తక్కిన రాష్ట్రప్రభుత్వాలవారెవ్వరుగాని ఇలాంటి అకార్యకరణానికి పూనుకోలేదు. తమసొంత విషయమైనప్పటికీ బెంగాలు ప్రభుత్వం కూడా ఇట్టిచర్యకు గడంగలేదు. బ్లెయిరుగారు పదవి వదిలి స్వదేశానికి తరలిపోయినారు కూడాను. అలాంటి సందర్భంలో కందకు లేని దురద చామకన్నట్టు ఎక్కడో మధ్యరాష్ట్రప్రభుత్వంవారివ్వడు హితవాదపత్రికపైన చర్య పుచ్చుకోడంలో ఔచిత్యమేమైనా వుందా? పోనీ ప్రభుత్వంవారు ఇలాటివుత్తరువును జారీచేసేముందు మధ్యరాష్ట్ర పత్రికా సలహాదారుల సంఘంతో సైనా సంప్రదించారా అంటే అదీలేదు. పత్రికాసంపాదకులకూ ప్రభుత్వంవారికీ జరిగిన వొడంబడికకు విరుద్ధంగా మధ్యరాష్ట్ర ప్రభుత్వం వారిట్టి అసాధారణవైఖరిని ఎందుకు అవలంబించవలసి వచ్చింది? ఇలాంటి విపరీత పరిస్థితులలో ఈ వార్తకు ఆధారభూతమైన వ్యక్తిపేరును తెలుపజాలనని హితవాద పత్రికా సంపాదకుడు వహించిన ధీరవైఖరిని పత్రికా స్వాతంత్ర్యాన్ని ఆదరించేవారంతా బలపరిచి తీరుతారు. పత్రికల హక్కులు కాపాడటానికి తాము సర్వసంసిద్ధుల మని ప్రకటించిన సర్ సుల్తాన్ అహమద్ గారీవిషయమై ఏమి నమూధాసం చెప్పగలుగుతారో గదా! ప్రజాభిప్రాయాన్ని గమనించి మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారింతటనైనా తమ ఉత్తరువును వుపసంహరించుకుంటారని నమ్ముతున్నాము.

సోవియటు సేనలు నీపరునది దాటుచున్నవి

జర్మనుల తీవ్రప్రతిఘటన

మాస్కో, అక్టోబరు 8:—

నీపరునదిని రష్యను టాంకుదళం తెప్పలమీద దాటెను. నీపరునది పశ్చిమతీరమున భీకరపోరాటములు జరుగుచున్నవి. నీపరునదిని దాటిన రష్యనుసేనలు 6 శత్రుస్థానములను ఆక్రమించెను. ఇంకను మరికొన్ని రేవులను నీపరునది పడమటి యొడ్డున రష్యను లాక్రమించుచున్నారు.

నీపరునదిని రష్యను సేనలు దాటుతూ ఉంటే ఆవలియొడ్డు నుంచి జర్మనులు సుడ్లవర్షం రష్యనుమీదకలిపించుచున్నారు ప్రళయ భీకరమైన అగ్నివర్షంగావుంది.

అనేకరేవులలో ఒక్కమారుగా రష్యను సేనలు దాటుచుండుటవల్ల ఎదిరించి అడ్డగించుటకు జర్మనులకు సాధ్యమగుటలేదు.

నీపరునది పశ్చిమతీరమున అనేక ప్రదేశాలలో నేడు భీకర పోరాటం జరుగుచున్నది. జర్మనులు చాలా టాంకులను కాల్బలములను అచటికి హెచ్చుగా పంపించుచున్నారు. 40 జర్మను బాంబరు విమానాలు రష్యను సేనలపై బాంబులను కురిపించుచున్నవి. కాని జర్మనుల ప్రయత్నములన్నియు విఫలమగుచున్నవి. జర్మను లెంతపట్టుదలతో పోరాడుచున్నారో, అంతకంటె అధికంగా రష్యనుసేనలు యుద్ధరంగములోనికి దుముకుచున్నది.

నల్లసముద్రతీరమందున్న నికోలాయెవ్ అను రేవునుండి నీప్రోపెట్రోవ్స్కువరకు పోయే రైలుమార్గంమీద ఉన్న పెరియాస్లావుకు దిగువగా నీపరునదిని రష్యనులు విశేషంగా దాటుచున్నారు. పై జెప్పిన రైలుమార్గంమీదనే జ్నామెంకా అనే రైల్వే జంక్షనుకలదు. దీనిని కూడా పట్టుకొనుటకై రష్యనుసేన క్రెమెంచకనుండి నీపరునదిని దాటివచ్చుచున్నది.

క్రిమియానుంచికూడా యావత్తు రహదారీయున్నూ జ్నామెంకామీదుగానే పోవాలి ఇటువంటి ఆయువు పట్టువంటి పట్టణమును రష్యనుసేనలు ఆక్రమించుటకు దండెత్తుచున్నవి.

ఒక్కరోజులో జర్మనులు 14 పర్యాయములు ఎదురుదాడులు చేసిరి. సుమారొక 12 గ్రామాలలో నుండి జర్మనులను రష్యనులు తరిమివేసిరి. నీప్రోపెట్రోవ్స్కు పట్టణంవద్దనున్న నీపరునది వలయప్రాంతమంతయును రష్యనుల వశమగుటకు సిద్ధంగా ఉంది.

కీవునగరమునకు ఉత్తరంగా నీపరునదిని రష్యనులు దాటుచున్నారు. అచట జర్మనులు ఎదిరించి తీవ్రంగా పోరాడుచున్నారు. కాని అచటనే జర్మనుసేనకు విపరీతమైన నష్టము కలుగుచున్నది.

క్రిమియాకు రష్యనుసేన సమీపిస్తోంది

రష్యనుసేనలకు క్రిమియా చాలా చేరువలోనికి వచ్చిందని రెడ్‌స్టార్ పత్రిక వ్రాయుచున్నది. టామాను ద్వీపకల్పంలో రష్యనుసేనలు ముందంజవేయుచున్నవి.

జాపోర్జ్జోవద్దను మెలిటిపోలువద్దను రష్యనుసేన చాలా పట్టుదలతో శత్రువులను ఎదిరించి పోరాడుచున్నది.

క్రిమియాలోని జర్మనుసేనలు తప్పించుకొని పోజాలక రష్యనుసేనలకు చేజిక్కవలసిన దురవస్థ ఏర్పడనున్నది. స్టాలిన్‌గ్రాడు ముట్టడి జరిగినప్పుడు జర్మనుసేనలకు ఏగతిపట్టెనో క్రిమియాలోని జర్మనుసేనలకు కూడా ఇప్పుడు అదే గతి పట్టును.

ఈ సంవత్సరం శీతకాలంలో జాపోర్జ్జోవద్దను, నీప్రోపెట్రోవ్స్కువద్దను జర్మనులు స్తంభించి స్థిరంగా ఉండవచ్చుననే ఆశతో నుండిరి. కాని ఆ కోరిక నెరవేరదు. కీవు నగరంలోని జర్మనుసేనలు కూడా ప్రమాదావస్థలోనే ఉన్నది.

కీవుకు ఉత్తరంగా కూడా రష్యనుసేన నీపరునదినిదాటి వచ్చుచున్నది.

కీవుకు ఆగ్నేయంగా 50 మైళ్లలోనున్న పెరియాస్లావుపద్ద రష్యనుసేనలు ఒక్కరాత్రిలో 4 గంటలలో నీపరునదిని పెద్ద రష్యనుసేన దాటెను.

రష్యా ఉత్తరభాగంలో వైటురష్యాలో ప్రిపెటునది నీపరునదితో కలియుచున్నది. అచటకూడా, గోమెలుకు దక్షిణంగా నీపరునదిని రష్యనుసేనలు దాటుచున్నవి.

ఈ విధంగా (1) ప్రిపెటునదీ సంగమం వద్దను (2) పెరియాస్లావువద్దను (3) కీవుకు దక్షిణంగా క్రెమెంచకు వద్దను నీపరునదిని రష్యనులు దాటుచున్నారు.

లట్వియా సరిహద్దులకు 80 మైళ్లలో రష్యనుసేన

కీవునుంచి లెనిన్‌గ్రాడుకు పోయే రైలుమార్గంమీదనున్న నెవెలు అను స్టేషనును రష్యనులు ఆక్రమించిరి. లట్వియా సరిహద్దులకు 80 మైళ్లలో రష్యనుసేనలున్నవి. లట్వియాపైపుగా ఇంకను ముందుకుపోవుచున్నది. వైటిస్కుపైపుగాని రష్యనుసేన నిన్న 7½ మైళ్లు ముందుకుపోయిను. 50 గ్రామాలను ఆక్రమించెను.

జర్మను నష్టములు

అక్టోబరు 7 తేదిని రష్యాలోని అన్ని రంగములలోను 50 జర్మను టాంకులున్నూ 87 జర్మను విమానములున్నూ నష్టమైనవి.

చైనాయుద్ధం:

పాంగై ఆగ్నేయంగా చైనాసేన విజృంభణ

జపానుసేనల ఆపజయం

చుంకింగు, అక్టోబరు 7:—

పాంగై-నాంకింగు, హాంచోనగరముల మధ్యనున్న త్రికోణప్రదేశంలో గత 9 దినములనుండియు చైనాసేనలు జపానువారిపై దండయాత్ర సాగించెను. యాంగ్సీనదిమీదనున్న వూహూపట్నాన్నూ పాంగైకు 85 మైళ్లు ఆగ్నేయంగా ఉన్న హాంచోకునూ మధ్య పెద్దపట్నములు కొన్నింటి మీద కు చైనాసేనలు దండెత్తుచున్నది. జపానువారి ఆక్రమణలోనున్న కొన్ని ప్రదేశములనుండియు జపానుసేనలు వెడలిపోవుతున్నది.

ఆన్వేలోని తూర్పుభాగంలోని రైలు మార్గములను ఆక్రమించుటకు చైనా సేనలు ముందంజవేయుచున్నవి.

(1) సుంకాహూ (2) సువోలీమూవో అను రెండుపట్టణములను చైనా సేనలు ఆక్రమించెను. ఇచటి జపానుసేనలు నలువైపుల ముట్టడింపబడినవి.

క్వాంటేకు తూర్పువైపునకూడా చైనా సేనలు ముందుకుపోవుచున్నవి. క్వాంటేకు ఆగ్నేయంగా ఉన్న సియావోఫెంగులోను పశ్చిమ చికియాంగులోను ఉన్న జపాను సేనలు వెనుకకు కొంచెం కొంచెంగా పోవుచున్నవి. సెంచెనులోను కియాను లోను ఉన్న జపానుసేనలు ఆ ప్రదేశాలను ఖాళీ చేసినవి.

యుగోస్లావియాలో పోరాటం

లండను, అక్టోబరు 8:—

విన్నోకు ప్రెస్ పట్నాలను యుగోస్లేవ్ స్వతంత్రసేనలు పట్టుకున్నట్లు మరికొన్ని సేనలు జాగ్రెబ్ - వారన్కిన్సి కెలెనువైపు వారన్డిన్సిక్ - టాప్లిన్‌ను, హంగేరియన్ సరిహద్దున లండ్బర్గును పట్టుకొన్నవని స్వతంత్ర యుగోస్లేవ్ రేడియో చెబుతోంది టుస్లాపట్నం అక్టోబరు 1వ తేదీన పట్టుకొనుటలో 2167 సైనికులు సేనానితో సహా 30 మంది జర్మనుఆఫీసర్లు ఖైదీలైరి. 500 జర్మనులు నిహతులైరి 400 క్షతగాత్రులైరి.

డాల్మషియన్ తీరాన జర్మనుల అపజయం

డాల్మషియను తీరానవున్న కొన్ని దీవులపై జర్మనులు దిగకుండ పార్టిజన్ సేనలు అడ్డుపెట్టినవి. స్ప్లిట్‌కు దక్షిణమున హార్బర్ ప్రాంతమున కూడా ఇదేవిధముగ జరిగినది. ఆస్ట్రియాను ఇటలీతో కలుపు స్లావినియా రైల్వేనున్నియు భేదించబడినవి. ఇస్ట్రియన్ ద్వీపకల్పంలోని జర్మనుసేనలు ఇటులు విడగొట్టబడినవి.

బ్రిటను-ప్రపంచశాంతి

క్రిప్స హెచ్చరిక

లండను, అక్టోబరు 8:—

వినూత్న ఉత్పత్తిశాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌గారు బహిరంగసభలో ఉపన్యసిస్తూ "బ్రిటిషు" కామన్ వెల్తు, అమెరికా సంయుక్తరాష్ట్రాలు రష్యా, చైనాలు ప్రపంచశాంతిని సంరక్షించుటకు సంగ్రామకారణాలను తొలగించుటకూ కలసి ఏకముగా వ్యవహరించుటకు నిశ్చయించుకొనవలెనని ప్రకటించారు.

ఇందుకుగాను బ్రిటను ప్రజాప్రాతినిధ్య పరిపాలనా సిద్ధాంతాలయందు తనకు గల గాఢ విశ్వాసాన్ని ముందుగా తన స్వంత వ్యవహారాలలో నిరూపించాలి. అంతర్జాతీయ వ్యవహారాలలో మనమేసిద్ధాంతాలను ఏధర్మాలను ప్రతిపాదిస్తున్నామో, వానిని ముందుగా మనదేశంలోనూ మనసామ్రాజ్యంలోనూ అమలుజరిపి చూపించాలి. ఇతరజాతులకు బోధించుట కొకధర్మసూత్రాలు మనస్వానుష్ఠానికి మరియొక విధమగు ధర్మసూత్రాలు వుండకూడదు అని క్రిప్సుగారన్నారు.

లండనువై విమానదాడి

లండను, అక్టోబరు 8:—

నేటిరాత్రి గూడా లండనులో శత్రువిమానదాడి హెచ్చరికలు కొంతసేపటికి భద్రనాదాలు వినిపించాయి. నేటిదాడి నిన్న మొన్నటంత దీర్ఘమైనదిగాదు.

జర్మను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

వెలికియాయి అను పట్టణమునకు దక్షిణంగా చాలా తీవ్రయుద్ధం జరుగుచున్నది. రష్యనులు కొంతవరకు చొచ్చుకొని ముందుకు వచ్చిరి.

త్రైరాజ్య సమావేశం

వాషింగ్టన్, అక్టోబరు 8:—

బ్రిటిషు, అమెరికను, రష్యను విదేశాంగ మంత్రుల సమావేశం కొలదిరోజులలోనే ప్రారంభంకానున్నది. ఈసభకు హాజరయ్యే అమెరికా ప్రతినిధులపేర్లను వారు మాస్కోకు చేరేవరకు ప్రకటింపరని తెలుస్తున్నది.

కోలంబంగారాలో జపానుసేన నిష్క్రమణ

వేకదీవివై అమెరికను విమానదాడి

లండను, అక్టోబరు 8:—

కోలంబంగారా దీవిలోని దక్షిణప్రాంతమునున్నూ, విలానున్నూ జపానుసేన విడిచిపెట్టిపోయినదని అధికారికత్యా ప్రకటింపబడెను. జపానుసేనలు దక్షిణమునుండి ఉత్తరమునకు పోవుచున్నవి. నిష్క్రమించెడి జపాను సేనలను తీసికొనిపోవుటకై ఒక జపాను యుద్ధనావ గత కొలది రాత్రుల నుండియు ప్రయత్నము చేయుచున్నది. ఆ నావలు అనేకము ముంచివేయబడెను. జపానుసైనికులు చాలామంది మరణించిరి. కొందరు తప్పించుకొనిరి. ఇంకా జపాను సేన నావలమీద అచటినుండి వెడలిపోవుటకు చాలా అవస్థపడుచునే యున్నవి.

మిల్లాలోని జపానుసేనకు సరకుసప్లయిలు నేరకుండు నిమిత్తమై కొలదివారముల క్రిందట వెల్లాలా విల్లాను మిత్రసేనలు ఆక్రమించెను. అందువల్ల విలాను జాపానువారు ఖాళీ చేయుచున్నారు.

జపాను ప్రభుత్వ ప్రకటన

టోకియో- అక్టోబరు 8:—

జపానుప్రభుత్వం నేడిట్లు ప్రకటించెనట:-

బుధవారంనాడు గురువారం నాడు శత్రువిమానదళం (అమెరికను విమానదళం) వేకదీవిలోని ఓటోరిషినూమీద దాడి జరిపిరి. యుద్ధనౌకాదళంకూడా ఆ రేవుమీద ఫిరంగులను కాల్చెను.

మరాడు జపాను యుద్ధనావలు ముంచబడెను

లండను, అక్టోబరు 9:—

సాలమనుదీవులలో చేరిన కొలంబంగారా దీవినుండి జపానుసేనలు వెడలిపోవుటకై ప్రయత్నము చేయబడెను. అప్పుడు వెల్లా సముద్రంలో అనగా కొలంబంగారా దీవి ఉత్తర ప్రాంతంలో ఒక జపాను క్రూయిజరు నావయున్ను రెండు డెస్ట్రాయరు నావలున్ను అమెరికనులచే ముంచివేయబడెను. మరొక రెండు జపాను డెస్ట్రాయరు నావలు కొంతనష్టపడి పారిపోయెను. అమెరికనులకు నష్టము కొలదిగా కలిగింది. నష్టపడి చెడిపోయిన జపాను యుద్ధనావలు (1) ఒకచిన్న క్రూయిజరు (2) నాలుగు డెస్ట్రాయరులు లెక్క తేలినవి.

ఒక క్రూయిజరు ఒక డెస్ట్రాయరు అమెరికను ఫిరంగిగుండ్ల దెబ్బలవల్ల మునిగినవి.

ఎం. అండ్ ఎస్, ఎం. రైల్వే

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే రాయపురం "సి" షెడ్డులో యిపుడు స్టోరు చేయబడిన దిగువ ఆయిటములను కొనుటకు ఆఫర్లు కోరబడుచున్నవి.

1. 40,000 వాడిన ఖాళీ గోతాలు, 2 మెంటలు 3 మణుసులవరకు పట్టునవి.
2. 2450 ఖాళీ వనస్పతిటిన్నులు 10 పౌండులవి.

ఆఫర్లుగల సీలుచేయబడిన కవరులపైన, "ఖాళీగోతాలకు లేక మరియు ఖాళీ వనస్పతి డబ్బాలకుఫరలు" అని వ్రాసి, ఈనెల 20వ తేదీలోగా దిగువ తెలిపినవారికి చేరులాగున పంపుకొనవలెను.

పార్కుటౌను, మద్రాసు 9-10-43 } టి. స్టీఫెన్‌సన్, చీఫ్‌కమ్మర్షియల్ మేనేజరు.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము. 32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంటులు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనందఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"లివరైన్ హైరాయిలు"(రిజిస్టర్డు)



వెంట్రుకలు మంచినెరసినవే, ఉమూలాగ్రంగా నల్లగా నిరిపినలాగునట్లు చేయును. ఇది 10 నంగరములకు పైగా జాగ్రత్తగచే తాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుండే లివరైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటి పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ నిధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి.

"లివరైన్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

గర్భినాల్ (రిజిస్టర్డు)

మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు అమోఘమైన చికిత్స.

ఒకసారి వాడిచూచిన దానిసుగుణము తెలియగలదు.

కెమిస్టు లందరివద్ద దొరకును.

కాట్నా (సి. పి.) నుండి ఒక శ్రీ వ్రాయుచున్నది:—మీమందు నాకు బాగా పనిచేసినది. పీపులోను, పొత్తికడుపులోను భరింపరాని బాధయుండెడిది. ఇంగ్లీషుమందులు యెన్ని తీసికున్నను ప్రయోజనం లేకపోయెను. నా స్నేహితురాలొకరు మీమందును గురించి చెప్పగా నేను వాడితిని. ఇపుడు బాగా స్వస్థత చేకూరినది. నేను దానిని కొంతమంది నా స్నేహితురాండ్రకు గూడ శిఫారసు చేయుచున్నాను.

(సం.).....

విజయ ఫార్మసీ, - త్రిచూరు.

అతనికి గ్రైప్ సిరప్ ఇవ్వండి

సెల్లింగ్ ఏజంట్లు: బెస్టో అండ్ కో. లిమిటెడ్.

GBK-2-76

ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన

1943 సం॥ రం అక్టోబరు 1-వ తేదీనుండి

కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మా కాతాదారులు గమనించ కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను పుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కంపౌడరు

CUTICURA TALCUM POWDER

సిసారూ 3-12-0 చొప్పున అన్ని వాపులలో దొరకును.

సుఖకరమయిన అధికముఖక్షౌరాలు



చిల్లరధర రు. 1—4—0. ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకం. మా పాతబ్లేడులు, మెద్దుబ్లేడులు వుంటే వాటి నన్నింటినీ పోసు చెయ్యండి. వాటితో యింకా వందలకొలది సుఖకరమైన ముఖ క్షౌరాలు చేసికోవచ్చు. ఉపయోగించేపద్ధతిని జాగ్రత్తగా అనుసరిం చండి; రెసూర్కాసాన దానిఖరీదును మొదటినెలలోనే రాబట్టివేస్తుంది. రెసూర్కాసాన పూర్తిగా భారతీయ పరిశోధన. ఈ పరిశ్రమ, పెట్టుబడి, నిర్మాణము - అన్నీ ఇండియాలో.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

స్పెన్సర్ అండ్ కంపెనీ, లిమిటెడ్.

మదరాసు, ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, కరాచీ, సిమ్లా, రావల్పిండి.

బిల్ఫ్రిడ్ పెరీరా లిమిటెడ్ వారివద్దను, సుప్రసిద్ధ కెమిస్టులవద్దను, మదరాసు ప్రావిన్షియల్ కో-ఆపరేటివు మార్కెటింగ్ సొసైటీకి సంబంధం గల అన్ని కో-ఆపరేటివు స్టోర్లలోను దొరకును. వ్యాపార వివరములకు వ్రాయగోరెదము.

No. 3

జాగ్రతగా వుండండి

...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాణ్యత రకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరికొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY. 12.
SOLE AGENTS:-

PATANWALA LTD.
BOMBAY. 3.

బళ్లారి సభ - కన్నడ సోదరుల ఆందోళన

సరిహద్దుల తగాదాలకు ఇది సమయం కాదు

సమావేశకర్తల విజ్ఞాపన

బళ్లారి, అక్టోబరు 7:—

బళ్లారి ఆంధ్రమహాసభ సమావేశకర్తలగు పి. వెంకటసుబ్బారావుగారును, ఎస్. రాజగోపాలశెట్టిగారును ఈ క్రింది విజ్ఞాపనము గావించుచున్నారు:—

రాబోవు ఆంధ్రమహాసభకు యేర్పాట్లన్నియు పూర్తికాకుచున్నవి సభజరుగు తారీఖులు దగ్గరకు వచ్చుచున్నకొలది మన కన్నడ సోదరుల ఆందోళన హెచ్చుచున్నది. ఈ ఆందోళనకు కారణమేమియు లేదు బళ్ళారి పట్టణమునుగాని, బళ్ళారిజిల్లాన గాని ఆంధ్రరాష్ట్రములో కలుపుకొనవలెనన్న ఉద్దేశ్యముతో ఈ సభలను బళ్ళారిలో సమావేశపరుచుట లేదనియు, మేమీ పట్టణములో నివసించుచుండుటచేత సభ నిచ్చట సమావేశ పరుచుచున్నామనియు, సంయుక్త కర్ణాటక పత్రికలో మా ఆహ్వాన సంఘమువారు స్పష్టము చేసియుండిరి.

సరిహద్దుల నిర్ణయం ఇప్పుడు కాదు

సరిహద్దులను నిర్ణయించుపని ఆంధ్రరాష్ట్ర నిర్మాణావసరమున నేర్పడు బౌండరీస్ కమీషనువారు చేయవలసియున్నది. ఈ సమస్యను యిప్పుడు మేము పరిష్కరింప బూనుకొనము. ఎందువల్లననగా ఒకప్రాంతము మాదియని ఒకడును, మాదియని మరియొకడును చెప్పుటవల్ల ఈ సమస్య పరిష్కారము కాజాలదు. ఆ ప్రాంతములో ఏభాషమాట్లాడువారెందరు కలరో లెక్కలుచూపినప్పుడే ఆప్రాంతమెవ్వరిదో నిర్ణయము కాగలదు. కనుక సరిహద్దుల విషయమై వాదోపవాదములు చేయుట ప్రస్తుతము నిరుపయోగము.

సరిహద్దులను నిర్ణయింపవలసిన సమయమువచ్చినప్పుడు తగినలెక్కలుచూపి బళ్లారి పట్నము మాదని మేము ఋజువుచేయగలము. ఈ పట్నములో మేము మైనారిటీగా నున్నామని వాదము కొరకు అంగీకరించినప్పటికిని, ఇచ్చట సభ జరుపు హక్కు కూడ గలదని కన్నడ సోదరులకు తెలుపగోరుచున్నాము.

విజ్ఞప్తి

పదకొండు జిల్లాల ఆంధ్ర సోదరులకు మేము గావించు విజ్ఞాపన యేమనగా: కన్నడిగులు మన ప్రధాన హక్కులను పరాల చేయుచున్నారు. కనుక మన హక్కులను రక్షించుకొనుటకు ఆంధ్రులు అత్యధిక సంఖ్యాకులుగా సభకు రావలసియున్నది. ఆంధ్రజిల్లాల జనసంఖ్య 1 కోటి 77లక్షలు. వీరిలో మూడవవంతు రాయలసీమలో నున్నారు. తక్కినవారు ఉత్తర పర్కాకులలో నున్నారు. మద్రాసు సభలో స్థాయిసంఘమువారు గావించియుండిన తీర్మానము ననుసరించి రాయలసీమజిల్లాలు 1200 సభ్యులను పంపవలసును. కోస్తాజిల్లాలు కూడ దాదాపు ఆసంఖ్యనేపంపగలవుదురు. ఈ సంఖ్యలో పగమైనను సభకు హాజరయదురను భావముపై ఆధారపడి ఆహ్వానసంఘం వారు యేర్పాట్లు చేయుచున్నారు.

తమ తమ ప్రదేశములనుండి యెంతమంది ప్రతినిధులు సభకు వత్తురో వెంటనే జిల్లా సంఘములవారును, తాలూకా సంఘములవారును తెలుపగోరుచున్నాము.

గుడివాడ కేసులో శిక్షల తగ్గింపు - విడుదల

గుడివాడ, అక్టోబరు 6:—

గత సంవత్సరం ఆగస్టు నెలలో అరెస్టు చేయబడి గత జూలైలో గుడివాడ రైల్వే సెబోటేజి కేసులో స్థానిక డిప్యూటీ మేజస్ట్రేటుచే 8 సం॥ శిక్ష విధింపబడిన లోగడ మ్యూన్సిఫ్ కవున్సిలరు శ్రీ గోనుగుంట్ల వెంకట సుబ్రహ్మణ్యగుప్త, మూడెడ్ల రామారావుగారలు అప్పటిలో నిర్దోషులని నిర్ణయింప బడుటచే ఆలిపురం క్యాంపు జైలునుండి యీ 4 తేదీన విడుదలై నేడు యిచ్చటకు వచ్చిరి. వీరి తోబాటు శిక్ష విధింపబడి, అనుభవించుచున్నవారికి వారిలో 3 సం॥ శిక్ష వారికి ఒక సంవత్సరమును, 2 సం॥ వారికి 9 మాసములును అప్పీలులో కృష్ణా సెషన్సు జడ్జీ గారిచే తగ్గించబడెను.

కీ॥ శే॥ శ్రీ వాసిరెడ్డి అఖిలాంధ్రేశ్వరాణి బహదూరిణిగారు

మచిలీపట్నం, అక్టోబరు 7:—

శ్రీ వాసిరెడ్డి అఖిలాంధ్రేశ్వరాణి బహదూరిణివారు శ్రీ చల్లపల్లిరాజా యార్లగడ్డ దుర్గాప్రసాదు బహదూరుగారి కుమార్తె మంగళవారం సాయంత్రం మచిలీపట్నంలో చనిపోయిరి. ఆమెకు 58 యేండ్ల వయస్సు యుండెను. ఆమె కుమారులు శ్రీ రాజా యార్లగడ్డ గుర్నాథప్రసాద్ బహదూరువారి సోదరులు అనేక బంధుమిత్రులు ఆమె మరణమునకు దుఃఖించుచున్నారు. ఆమె కుమారులు మచిలీపట్నం, బెజవాడ, గుంటూరులందు నిర్వహిస్తున్న సినిమాలు నిన్న మాయబడెను.

రాయలసీమ బాంక్

అనంతపురంజిల్లా కేంద్రశాఖ ప్రారంభము

(మా విలేఖరులవద్దనుండి)

అనంతపురం, అక్టోబరు 5:—

రాయలసీమజిల్లాల ఆర్థికాభివృద్ధికిసాయపడు ముఖ్యోద్దేశముతో ప్రారంభించియుండు రాయలసీమ బాంకుయొక్క అనంతపురం జిల్లా కేంద్రశాఖ నిన్న ఉదయం ఇచట ప్రారంభింపబడెను. జిల్లాకలెక్టరు శ్రీ టి. యస్. రామచంద్రన్ గారు అధ్యక్షత వహించి బాంకు అభివృద్ధిని గోరుచు ప్రారంభము గావించిరి. వర్తకప్రముఖులనేకులు వచ్చియుండిరి.

బాంకు పుట్టుకనుండె పాలకవర్గములో మండి ఎక్కువ పాటుపడిన శ్రీ మానేపల్లి నారాయణరావుగారు కలెక్టరుగారిని ప్రారంభింపగోరుచు ప్రసంగించిరి.

కార్యదర్శి క్లుప్తముగా నివేదికలో ప్రారంభముననే బాంకు పొందిన అభివృద్ధిని తెలిపి రాయలసీమాభిమానముకల్గిన ప్రజలు బాంకును ప్రోత్సహింపవలెనని గోరిరి.

రావుసాహెబ్ శ్రీనివాసులుగారు అధ్యక్షులకును, సభికులకును వందనము లర్పించిరి. అనేకులు బాంకులో షేరుహోల్డరులుగా చేర నంగీకరించిరి.

కాలవపల్లి వంతెన

శంకుస్థాపన ఉత్సవం

అనంతపురం, అక్టోబరు 5:—

కల్యాణదుర్గం వ్యాపారస్థానము, హెడ్ కార్టరు అయినను అనంతపురం కల్యాణదుర్గం రోడ్డులో కాలవపల్లెవద్ద పెన్నానదిలో ప్రవాహమువచ్చిన పుడు రాకపోకలు నిలచిపోయి ప్రజలు చాలకష్టపడుచుండిరి. కాంగ్రెసు మంత్రులపాలనలో శ్రీ బి. గోపాలరెడ్డిగా రిచటికి వచ్చినసందర్భమున ఒకపరి ప్రవాహమువల్ల కల్యాణదుర్గమునకు వెళ్లలేక నుమారుపదిమైళ్లు మట్టుకొని ఎంతో ఆలస్యముగా కల్యాణదుర్గము చేరుకొనవలసివచ్చెను. అప్పటినుండి కాలవపల్లెవద్ద పెన్నపై వంతెన నిర్మించుటకు జిల్లాబోర్డువారు ఎక్కువగా కృషి దేసిరి.

నిన్నటిసాయంకాలం అనంతపురజిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రామచంద్రన్ గారు వంతెన నిర్మాణమునకు శంఖుస్థాపన గావించిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ వి. లక్ష్మయ్యగారు వంతెనవల్ల కలుగు ఉపయోగములను తెల్పి ఈ పనికి ఎక్కువ సహాయమిచ్చిన అధికారులకు కృతజ్ఞతలెల్లడించిరి.

కడపజిల్లా బోర్డు

పరిపాలన నివేదికపై కలెక్టరు రివార్కులు

కడప, అక్టోబరు 6:—

1942-43 కడపజిల్లాబోర్డు పరిపాలనా నివేదికపై కలెక్టరుగారు కొన్నిరిమార్కులు గావించిరి. రాజంపేట, వెలిగల్లురోడ్డు చాలా హీనదశలో వున్నదనియు, ట్రంకురోడ్డు ఘాటుదగ్గర బాగుగాలేదనియు 6 మైలు మొదలు చెన్నూరువరకునగల ట్రంకురోడ్డు బాగాలేదనియు, ముద్దనూరు పులివెందుల రోడ్డు మల్లాల ఘాటురోడ్డు బాగాలేదనియు రిమార్కు చేయబడెను.

మలేరియా జ్వరములను రానివ్వకుండుటకు ఏలాటి ప్రయత్నము ఈ సంవత్సరము జరుగలేదనియు పంచాయతీ గ్రామములలో నుండు మార్కెట్టులు పాయిఖానాలు బాగాలేవనియు సూచింపబడెను.

నూతనముగా ఏర్పాటు చేయబడిన జిల్లాబోర్డు సభ్యులకును అధ్యక్షులకును ఒండొకరులపై సమరసభావము కలదనియు అధ్యక్షులైన రావుసాహెబ్ పి. రాఘవరెడ్డిగారు బోర్డుయొక్క అధికసభ్యుల విశ్వాసమునకు పాత్రులై యున్నారనియు జిల్లాబోర్డు పరిపాలన మొత్తముపై బాగాయున్నదని జిల్లా కలెక్టరుగారు వ్రాసియున్నారు.

నంద్యాల రాజకీయఖైదు విడుదల

నంద్యాల, అక్టోబరు 4:—

ఇండియా రక్షణ చట్టమాక్రింద శిక్షింపబడియుండిన కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శియగు శ్రీయుత ఆర్. కే. రామలింగారెడ్డిగారు, అల్లిపురం జైలునందు తన శిక్షను పూర్తిగా అనుభవించి, శుక్రవారం రోజున విడుదలై, తన స్వగ్రామమగు చాగలమర్రికి వెళ్లిరి.

నర్సాపురం

అక్టోబరు 6:— నర్సాపురం క్లబ్బు జనరలుబాడీ సమావేశము శ్రీ ఎ. యం. యస్. లూగట్ (సబ్‌జడ్జి) గారి అధ్యక్షతను జరిగెను.

శ్రీ పి. యం. నాయక్ అధ్యక్షులుగను పి. వై. సోమయాజులుగారు ఉపాధ్యక్షులుగను డాక్టరు పొన్నపల్లి సుబ్రమణ్యం ఉ. నరసింగరావుగార్లు కార్యదర్శులుగను కళా సుబ్బారావు పెద్దాడ రాజలింగమూర్తి, బాట్ల తిరుపతిరాజు గ్రంథి వెంకటరెడ్డినాయుడుగార్లు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

పరయధన్

మదరాసు, అక్టోబరు 9:—

విఖ్యాత డైరెక్టరు నితిన్ బోసు శ్రీలంకలో తీసిన ప్రథమచిత్రం 'పరయధన్' సాధారణంగా బాంబేచిత్రాలు టెక్నికల్‌గాను, కలకత్తాచిత్రాలు భావసంస్కారానికి పేరుపడ్డవి. నితిన్ బోసుతీసిన ఈచిత్రం అన్నివిధాలా అత్యుత్తమంగా ఉంటుందని ఆశిస్తున్నారు. సుప్రసిద్ధతారలు లీలాదేశాయి, బల్వంత సింగ్, మాయాబెనర్జీ ప్రభృతులు ఈ చిత్రంలో పాల్గొన్నారు. ఇదే చిత్రం 'విచార్' అనేపేరుతో బెంగాలీలోకూడా తీయబడింది. పరయధన్ మద్రాసు సాగర్ థియేటరుకు త్వరలో రానున్నది.

ఆమె మోకాళ్లు

రెండింతలు వాచెను

కారణందుర్భరమైనకీళ్లవాతమే

ఈ స్త్రీ మోకాళ్లు కీళ్లవాతంవల్ల, లేవలేనంతగా వాచి మంచముపట్టెను. తరువాతకృష్ణస్ సహాయంతో మూడు వారాలలో లేచి తిరగ గల్గింది. ఈ ఉత్తరం చూడండి:—

"నాలుగు మాసాలక్రితం నాకు మోకాళ్లలో కీళ్లవాతం ఆరంభమైనది. లేవడానికి కూడ శక్తిలేక అయిదురోజులు మంచంలోనే పడుకున్నాను. మోకాలు రెండింతలు వాచి భరింపరానిబాధ కలుగజేసెను. అప్పుడు నేనొక కృష్ణస్ సాట్సు బుడ్డికొని, రాత్రి ఒక అరచెమిచా, ప్రొద్దున ఒక అరచెమిచా వంతున మొదటి మూడురోజులు పుచ్చుకున్నాను. మూడువారాలలో నా మోకాళ్లు మామూలుగా అయిపోయినవి. నేను లేచి తిరగగల్గాను." —శ్రీమతి జె. బి.

కీళ్లవాతానికి ఒకటే మూలకారణం—మూత్రసంబంధమైన ఆమ్లము కీళ్లలోను, కండరాలలోను కూడుకుంటుంది. విరేచనం సాఫీగా అయేటట్లు చేసే లవణాలు మాత్రమే మీ ఆమ్లాన్ని పోగొట్టును.

కృష్ణస్ మూత్రపిండాలపైన, పేగులపైన పనిచేయడమేకాకుండా కూడుకున్న మూత్రసంబంధమైన ఆమ్లాన్ని శుద్ధిపరచును. ఇవియే కృష్ణస్ చికిత్సలోనున్న రహస్యాలు.

అన్ని స్టోరులు కెమిస్టులు, బజార్లలోను లభించును. Kruschen.

No 5

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 30 వత్సరాల్పుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్యరీతిను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: ఆప్టా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములగల ఉచిత క్యాటలాగునకు డయామెలినకు, పోస్టుబాక్సు, నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.



కార్మినో

బాల సంరక్షణి

శిశువులకు కలుగు మలబంధకము, దిబ్బయము, పురుగులబాధ, పొట్టనొప్పి, జ్వరము, యీడ్పుపు, తేన్పు మొదలగు రోగములను నివారించునది. దంతోత్పత్తిని సుఖదాయకముగా చేయునది. శిశువును బలాఢ్యులుగాను, స్వాస్థ్యవంతులుగాను చేయునది.

లుప్తి బ్రబెటు ఖరీదు రూ. 1-4-0 పుస్తకము ఉచితము

బ్యాక్టాక్షో—ది తుర్టర్ కెంబర్ ఆఫ్ ఇండియా తేరుపెట్టి, 250, మద్రాసు

ప్రత్యక్షము:—దాదా అండు కంపెనీ, మద్రాసు

ఇతర యోగ్యతలో అన్ని పెద్దలుమతము దొరకును.

పండిత సుబ్రహ్మణ్యశాస్త్రులవారి ఆయుర్వేద నిలయములో

అన్ని ఆయుర్వేదపదార్థములు దొరకును. అన్నివ్యాధులకు చికిత్సమందుబడును.

బెజవాడ

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు - - - మధుర.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన వరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,

చీఫ్ యేజంట్లు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

సేలం.

మెజిస్టిక్ డైమండ్ వర్క్సు పెద్దబజారు, తిరుచినాపల్లి.

ధర్మల పట్టీ. నికర్మమైన ధరలు.

వి. పి. పి. ద్వారా మాత్రమే పంపబడును.

నం. 1 చక్రానగ నివ్వటేళ పట్టె ఎర్రకమలాల పైజు		రంగూను డైమండ్సు పైజు		మొదటి రకం	రెండవ రకం
2½	కారట్టు 1-కి రు. 1 12				
3	,, ,, 1 14	2½ నుంచి 4 వరకు	100 ... ... కూ.	72 0	68 0
4	,, ,, 2 0	5 & 6	,, ... ,,	62 0	57 0
5	,, ,, 2 2	7 & 8	,, ... ,,	52 0	47 0
6	,, ,, 2 4	9 & 10	,, ... ,,	43 0	39 0
7 & 8	,, ,, 2 6	11 నుంచి 20 వరకు	,, ... ,,	37 0	34 0
9 & 10	,, ,, 2 8	21 నుంచి 30 వరకు	,, ... ,,	34 0	31 0
11 మొదలు 12 వరకు	,, ,, 2 10	31 నుంచి 60 వరకు	,, ... ,,	30 0	26 0
13 మొదలు 15 వరకు	,, ,, 2 12	½ కారట్టు, అందుకుపైన	... ... ,,	2 8	...
నన్నము కోడి ఒకటింటికి	,, 3 0				

ఎ. బాపుసాహెబు. (ప్రొప్రయిటరు) మరాపు నగలువర్తకులు.

Telegrams : Mysorebank. టెలిఫోను: 2369. పో. బా. 87.

బ్యాంక్ ఆఫ్ మైసూర్

లిమిటెడ్.

1913 లో స్థాపితము.

(మైసూరు సంస్థానములో స్థాపింప బడినది.)

మెంబర్ల లయబిలిటీ లిమిట్ కాబడినది.

మైసూరు మహారాజాగారి గవర్నమెంటుకు బ్యాంకర్లు

ప్రకటన

బ్యాంక్ ఆఫ్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్లు, తమ మద్రాసు బ్రాంచివారు, జార్జిటౌను, 120 ఆర్మీనియన్ వీధి, (మొదటి అంతస్తు) యందు యీ నెల 8-వ తేదీ నుండి వ్యాపారము ప్రారంభించిరని తెలియజేయుటకు సంతసించుచున్నారు.

భారత విమానదళానికి రెక్రూటుమెంటు

మద్రాసు అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరు (విమానదళం) గారు విమానదళంలో యీదిగువ పనులయందు తర్ఫీదు నొందుటకు అభ్యర్థులను సందర్శించి, సెలెక్టు చేసుకొనుటకు అక్టోబరుమాసములో యీదిగువ పట్టణాలకు విచ్చేయుదురు.

వైర్లెస్ ఆపరేటర్లు. ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు. ఆర్మర్లు. ఎలెక్ట్రిషియన్లు. ప్లయిట్ మెకానిక్కులు. షీట్ మెటల్ వర్కర్లు. సుమస్తాలు. ఫోటోగ్రాఫర్లు పగ్గా. పగ్గా.

పట్టణాలు	సందర్శించు స్థలములు	తేదీలు
బెజవాడ	టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసు, బందరురోడ్.	అక్టోబరు 12, 13, 14, 15.
మచిలీపట్టణం	ట్రావెలర్సు బంగళా	అక్టోబరు 16.
రాజమండ్రి	,,	అక్టోబరు 17,18 to 20ఉదయం
కాకినాడ	,,	అక్టోబరు 21, 22.
విజయనగరం	,,	అక్టోబరు 23 మధ్యాహ్నం 24, 25 ఉదయం.

దరఖాస్తుదారులు తమతమ విద్యార్హతదితర సర్టిఫికెట్లనో హాజరు కావలెను. 18 సం॥ పైన, 38 సం॥లోపు వయస్సుగల పురుషులు పనికివత్తురు.

లస్టర్ రిజిస్టర్డు

వీర్యశక్తి ప్రభావ మెక్కువన్నది? తినిన ఆహార పదార్థములను ఉర్జించుటకొరకు నరములకు శక్తి అవసరము. అటువంటి వైశిష్ట్యమునిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. అస్థిరమగు వృద్ధిమాంద్యమును నష్టపరచు, వృద్ధ్యాధిక్యత, మలబద్ధకము, అజీర్ణము, ఉల్బణము, నేహము మరియు పులు, నిత్యశక్తి నరములు దౌర్బల్యము పైశ్యాన్యములు ఇవన్నియూ నూతనమై రక్తశుద్ధియై శరీరమునకు శాంతివచ్చును.

చెల పెద్ద సీసా రు. 3/12 మీడియం రు. 2/2, చిన్న సీసా రు. 1/3.

ప్రతిపాపులో దొరకును. ప్లైస్టులు కావలెను.

ది లస్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, - బెంగుళూరు సిటీ.

ALL KINDS OF GENUINE AND RELIABLE MEDICAL PRODUCTS.
STANDARDISED UNDER MOST HYGIENIC CONDITIONS AND THOROUGHLY RELIABLE.

Medicinal Ampoules, Biological Extracts, Colloid Products, Malt Compounds, Vitamin Preparations, Medicinal Specialities, ETC; ETC;

THE EASTERN DRUG CO.,
Manufacturing Chemists,
MASULIPATAM (S. India).

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. గ్లేజుకాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

ప్రయాణం లివర్ బ్రదర్సు వారి సందేశము



సబ్బులను మామూలు ప్రకారం అంద చేయుట మాకు ప్రస్తుతం కొంచెం కష్టతరముగానే కనిపించు చున్నది. దీనికి రెండు ముఖ్యమైన కారణములున్నవి. యుద్ధము రాకపూర్వము వివిధ దేశములనుండి సబ్బు సప్లయి కాబడేది గాని యిప్పుడు యితర దేశపు సబ్బులు ఇండియా దేశమునకు చేరకుండుటచే మీరుమీకు కావలసిన సబ్బునకు ఇండియాలోని సబ్బు ఫ్యాక్టరీల మీద ఆధారపడవలసియున్నది. మరియు సబ్బు తయారు చేయుటకు కావలసిన నుడి పదార్థములుకూడా యుద్ధమునకు కావలసి యుండుటచే మా ఫ్యాక్టరీలో తయారు చేయగలిగినంతచేయుటకు వీలగుట లేదు. ఇన్ని యిబ్బందు లున్నప్పటికిన్ని మీకు యిష్టమైన సబ్బులు ఇండియాలో యే పట్టణమందైనను కొనగలరు.



యుద్ధమువల్ల నుడి పదార్థములయొక్క ధరలు పెరుగుటచే సబ్బుల ధరలుకూడా హెచ్చించ వలసివచ్చినది. సబ్బులు తయారు చేయునపుడు యెక్కువ లాభములు పొంద వలయుననే వుద్దేశము లేదు. ధరలు తక్కువగా యుంచుటకు తీసుకోదగిన చర్యలన్నియు తీసుకొంటు చున్నవి. కొంతమంది వ్యాపారస్తులు విపరీత లాభములు పొందవలెనను కోరికతో ధరలు యిష్టము వచ్చినట్లు హెచ్చించు చున్నారు. గాని మేము తరచుగా సరసమైన ధరలను ప్రచురణ చేయుచున్నాము. మీరు యీ ధరల కంటె యెక్కువ యిచ్చుటకు సిద్ధపడకుండావుంటే మనవుభయులకు విపరీతపు లాభములు పొందేవారిని ఎదుర్కొనుటకు వీలవుతుంది.

ఎండ పెట్టండి

సబ్బును అనవసరంగా పాడుచేయవద్దు. ఎప్పుడు నీటిలో తడవనియ్యవద్దు—తొందరగా కరిగిపోవును. వాడనప్పుడు ఎండపెట్టుడు సబ్బు అయిపోయేటప్పుడు మిగిలే చిన్నముక్కను కొత్త సబ్బునకు తడిచేసి అంటించి ఎండలోపెట్టండి. ఇది బహుసులభమైన మార్గము.

మేము వాగ్దానము చేయుదుము

లివర్ బ్రదర్సువారు ధరలను తక్కువగా యుంచుటకు తగుచర్యలను తీసుకుంటారు. అన్ని సోపులకు కావలసినవి సప్లయి చేస్తారు. ఇది మేము చేయగలిగిన పని—దీనిని మేము ఇండియాకు నలభై సంవత్సరముల పైనుంచి చేయుచుంటిమి.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు
సన్ లైటు • లైఫ్ బాయి • లక్సు టాయిలెట్ • లక్సు లైఫ్ బాయి టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్

L-COM. 81-149 TL

స్థానిక వార్తలు

చెన్నపురిలో దశరావుత్సవాలు

చెన్నపురి, అక్టోబరు 9:—

చెన్నపురిలో దశరా వుత్సవాలు మొన్నటితో ముగిసినవి. చెన్నపురి ఆంధ్రమహాసభలో 3 వ తేదీ రాజపింహ నాటకంతో వి. పి. హాలులో ప్రారంభమై మహర్నవమి రోజున 'విడాకులు' నాటక ప్రదర్శనతో జయప్రదంగా ముగిసినయ్. 'విడాకులు' నాటకంలో కామకాశ్రీగ శ్రీ పొన్నపల్లి వెంకటేశ్వర్లు, శారదగ శ్రీమతి కమలాదేవి ప్రత్యేక ప్రశంసార్హులు.

ఆంధ్ర మహిళాసభ విజయదశమి మహోత్సవాలు 5 వ తేదీన బొబ్బిలిరాజ సమారి శ్రీమతి ఇందిరాదేవిగారిచే ప్రారంభమై 7 వ తేదీ ఆటపాటలు, నాటకాలు మున్నగువాటిలో పాల్గొన్న పిల్లలకు శ్రీమతి కాశీభాధుని రామాయమ్మగారు రచించిన బహుమతులను శ్రీమతి లక్ష్మీకాంత పుల్లారెడ్డిగారు పంచుటతో ముగిసినవి. ప్రతినిత్యము ఉదయం పూజలు, బీదలకు అన్న, వస్త్ర దానము సాయంత్రం సంగీత, నృత్యప్రదర్శనాలు జరిగినవి.

ఆంధ్ర విజ్ఞానసమితి రాయపేటలో మహర్నవమి కోజున సరస్వతీపూజ జరిపారు శ్రీమతి పి. రాజరత్నం, శ్రీ సి. రాజరత్నం గారలు పాటలు పాడారు.

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘము స్త్రీల శాఖ

పైశాఖవారి యాజమాన్యమున రేపు సాయంత్రము 5-45 ఘంటలకు త్యాగరాయనగరం దీనదయాళుపీథి "వాణీవిలాస్" భవనమున శ్రీమతి కోకిలం చిత్తూరు సుబ్రహ్మణ్యముపిళ్ళై, ఫిడియల్ మధురముత్తు మృదంగవాద్యములతో పాటకచ్చేరి గావించెదరు.

పై సంఘ యాజమాన్యమున రేపు సాయంకాలము 5-45 ఘంటలకు సంగీత విద్వాన్ యస్. వి. పార్థసారథి శ్రీ గోవిందస్వామి నాయకర్ ఫిడియల్ రామ్మాడ్ ఈశ్వరయ్యర్ మృదంగము, పక్కిరి స్వామి నాయుడు మోర్సింగ్ వాయద్యములతో గోఖలే హాలులో కచ్చేరి గావించెదరు.

ఎలక్ట్రిసిటీ వాడుక

ఎండకాలంలో మదరాసు నగరవాసులు ఫానల కుపయోగించుటకై విద్యుచ్ఛక్తి నూటికి 25 వంతు ఎక్కువ వాడుకోవచ్చునని సూచింపబడెను. ఈ సౌకర్యము అక్టోబరు 1 నుండి లేక అక్టోబరులో కొలతీసుకొను తేదీనుండి 1944 మార్చి 31 వరకు ఉండదని, పోలీసు కమిషనరుగారు ప్రకటించుచున్నారు.

ఉద్యోగుల మార్పులు

రావు సాహెబ్ ఎస్. నరసింహశాస్త్రులుగారు, తాడేపల్లిగూడెం ఇంజనీరు అక్టోబరు 1 నుండి 2 నెలలు సెలవొసంగబడిరి. ఎస్. నారాయణస్వామయ్యరుగారు, సూపర్ వైజరు అసిస్టెంటు ఇంజనీరుగ నియమింపబడిరి.

రావు సాహెబ్ పి. రామదాసుగారు, మదరాసు కలక్టరువద్ద అసిస్టెంటు సేలంకి బదిలీ చేయబడిరి. వారిస్థానే మహమ్మదు సుల్తాన మొహి ఉద్దీను హుస్సేనుగారు నియమింపబడిరి.

రావు సాహెబ్ మహమ్మదు జియాఉద్దీను సాహెబుగారు, జిల్లాపోలీసు సూపర్నెంటు పింఛను గైకొనుటకు ముందు అక్టోబరు 5 నుండి సెలవొసంగబడిరి.

జె. ఎ. సి. హాపెలుగారు అక్టోబరు 29 నుండి నవంబరు 24 వరకు సెలవొసంగబడిరి

డాక్టరు ఎ. శ్రీనివాసనుగారు రిటైర్డ్ సివిలు సర్జను మదరాసు మెడికలు కాలేజి ప్రొఫెసర్సుగ నియమింపబడిరి.

సి. ఎఫ్. వి. విలియమ్సుగారు సెలవు నుండి రాగానే హోముశాఖ కార్యదర్శిగ నియమింపబడిరి.

కె. రామునిమీనను ఐ. సి. ఎస్. గారు స్థానికసంస్థల ఇనస్పెక్టరుగ నియమింపబడిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 9:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెక్సికప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	81-8-0	82-10-0
,, బజారుధర ,,		82-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్		173-8-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		17-0-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		205-0-0
పప్పు		
కాన్పూరు	43-15-8	46-5-4

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 9:— 1-0 గం

పవరను 1-కి	(టోకు ధర)	54-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	54 6-0
పెట్లా బంగారు	(తులం)	78-10-0
గోల్డు మూసా తు 1-కి		78-0-0
వీసవెండి తులము 100-కి	(రేటు)	126-0-0
వెండి తులం 1-కి		1 4 0

ఆంధ్ర మహాసభ

మద్రాసులో ఎన్నికల రేపు జరుగును

మద్రాసు అక్టోబరు 9:—

కన్వీనరు తిట్టా వంకటరాఘవాచార్యులుగారిట్లు వ్రాయుచున్నారు:—

ది 10-10-43 వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు మౌంటురోడ్డు, మద్రాసు మహాజనసభ హాలులో, (న్యూఢిల్లీ ఢిల్లీ టరుకు ప్రక్కన) బళ్లారిలో జరుగవున్న ఆంధ్ర మహాసభకు ఈ దినరీతిని ఎన్నికలు జరుగును. 40 మంది ప్రతినిధుల ఎన్నిక 4 రు స్థాయి సంఘసభ్యుల ఎన్నికటి మద్రాసుజిల్లాకు ఆంధ్రమహాసభకు. అధ్యక్ష కార్యదర్శుల యొక్కయూ కార్యనిర్వాహక వర్గముయొక్కయు యెన్నికలు జరుగును.

సర్ బోగంగారు

సర్ జార్జిబోగు (అడ్వైజరు) ఉద్యోగం నుండి విరమించిపోవుచున్నందున సెంటు మేరీహాలులో పీడోక్కలు సభ జరిగెను మేయరు తాడులింగ మదల్యారు అధ్యక్షత వహించిరి. జి. ఎ. నటేశను, అబ్దులు హమీదుఖానను, ఎ. శివరాజాగార్లు బోగుగారిని కొనియాడుచు ఉపన్యసించిరి. సర్ బోగుగారు ప్రత్యుత్తర మొసంగుచు గత 35 సం॥ సేవలో తాము ఎక్కువకాలం యీ నగరంలోనే గడపితిమనియు, నగరవాసుల సహకారానికి ఎంతయు కృతజ్ఞుడననియు తెలిపిరి.

రాకపోకలు

ఎస్. డబ్ల్యు స్లీపరుగారు ఉదకమండలమునకు నిన్నరాత్రి వెళ్లిరి.

సర్ రెడ్డిరెలు ప్లాదంగారు, విద్యాశాఖ డైరక్టరు నిన్న డెరాదూనకు పోయిరి.

సుందరవిలాససభ మేడపైన సభశాఖరు తెరుచెంగడం అనువాని శవముచూరుకి వేలాడుచు అగుపడెను. పోలీసు దర్యాప్తు చేయుచున్నారు.

తిరువళ్లూరు తాలూకాలో తిరుపచూరు గ్రామంలో పరసురాం అను 10 సంవత్సరముల బాలుడు ఇంటివద్ద కూర్చొనియుండగ పిలిటరీవచ్చి గోడవద్ద నలిపేసినందున గాయపడి జనరలు ఆస్పత్రిలో చేర్చగ చేయితెగ కొట్టవలసి వచ్చెను. ప్రమాదావస్థయందున్నాడు.

షెడ్యూల్డు తరగతి విద్యార్థులు స్కూలు ఫైనలు పరీక్ష మొదటిసారి పోయినానక యింక మూడుసారులు హాజరుకావచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి. ఇతర తరగతులవారికి రెండుసార్లే అవకాశం ఒసంగబడినది.

గంజాం, బలాసూరులో బియ్యంకరువు

కటకం, అక్టోబరు 8:—

గంజాం జిల్లాలోను బలాసూరు జిల్లాలోను బియ్యం కరువేర్పడినందున సంబల్పూరునుండి 2000 మణుగులు, కటకంనుండి 1000 మణుగులు బలాసూరునకు, కొరాపుట్టి నుండి గంజాంకి 90,000 మణుగులు బియ్యం (రోజుకి 2 హెగసుల చొప్పున) పంపుటకు రిక్షయి చిట్టు బరిస్సా ప్రభుత్వంవారు ప్రకటించిరి.

ఇండియాకు కాయధాన్యాల దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 7:—

ఇండియాలో ఎక్కువగా కాయధాన్యాల దిగుమతి చేయటానికి స్టీమర్లలో అవసరమగు స్థలమును బ్రిటిషు ప్రభుత్వము ప్రత్యేకించిందని ఇండియా ప్రభుత్వమునకు సమాచారం తెలిసినట్లు పత్రికా ప్రకటన తెలుపుచున్నది. కాయధాన్యాలు కొద్ది రోజులలో ఇండియాకు రాగలవనియు, అనుకొన్నంత సరకు యీ ఏడాది లోగా పూర్తిగా ఇండియా చేరకపోవుననియు తెలుపబడుచున్నది.

టాగూరుద్రాసు సూచనలు

(1-వ పేజి తరువాయి)

లభించుటలేదనియు 1933 సం॥లో ఇండియన్ మెడికల్ సర్వీసు డైరెక్టరు మేజర్ జనరల్ సర్ జాన్ మాగాగారు వ్రాసిరి. రోగములు కాబాటికి ప్రబలుచున్నవనియు, బెంగాలులో 100కి 78వంతులకు పుష్టికరమైన ఆహారములేదనియు ఆయన వ్రాసెను. ఎలుకలుగూడ కొన్నిమాసములకంటె యెక్కువ కాలము జీవింప వీలులేని ఆహారమును బెంగాలువారు భుజించుచుండిరని బెంగాల్ ఆహారశాఖ డైరెక్టరు వ్రాసియుండెనుఅనేక సంవత్సరములనుండి దేశములో నేర్పడిన దుస్థితి యిప్పుడు వికృతరూపముతో తాండవించుచున్నది. ఆహార సమస్యను శాశ్వతముగా పరిష్కారము చేయదలచుచో ఈ విషయమును పరిగణింపవలెను. పై పూతలవల్ల తాత్కాలిక ప్రయోజనము మాత్రమే కలుగగలదు. ప్రజల స్థితి యింకా హీనము కాకుండ చూడవలెను. ఈ సమస్యను పరిష్కరించుటకు ఇండియా ప్రభుత్వమువారు హృదయపూర్వకముగా పూనుకొని శాశ్వతమైన యేర్పాట్లు చేయవలెనని యిప్పటికైనను ఇండియామంత్రి ఇండియా ప్రభుత్వమువారిని కోరునని ఆశించుచున్నాను.

బ్యాంకు ఆఫ్ మైసూరు

హెడ్డాఫీసు, బెంగుళూరు.

1943 సం. జూన్ 30 వ తేదీతో అంతమైన అర్ధసంవత్సరపు బాలెన్సు షీటులో బ్యాంకు ఆఫ్ మైసూరుయొక్క రిజర్వుఫండు రూ. 28,00,000/-లు, కరెంటు, ఫిక్సెడ్ డిపాజిట్లు రూ. 5½ కోట్లు, అని నిరూపింపబడినది. పూర్తిగా సెక్యూరు చేయబడిన పెట్టుబళ్లు రూ. 2 కోట్లకు మించినవి. ఇండియా ప్రభుత్వమునకు, సంస్థానపు లోనులకు, పెట్టిన పెట్టుబళ్లు, నిలవవున్న రొక్కము కలసి రు. 3½ కోట్లకు మించినది. 1921 సం॥ నుంచి 12% డివిడెండు పంచుచున్నారు. 1934 నుంచి డివిడెండులు గాక 2% బోనస్‌లు యిచ్చుచున్నారు. ఈ బ్యాంకుయొక్క షేర్లు (రూ. 100/-లు చెల్లించబడెను.) రూ. 337/-లు చొ॥ స్టాక్ ఎక్సుచేంజిలో తెలుపబడినవి.

బ్యాంకు ఆఫ్ మైసూరు 1913 సం. వే 13 వ తేదీన, మైసూరు సంస్థానములో, మైసూరు ప్రభుత్వపు ఆదరణతో స్థాపింపబడినది. మద్రాసులో నెం. 120, ఆర్మీనియన్ వీధియందు, దీనియొక్క బ్రాంచి యీనెల 8 వ తేదీనుంచి వ్యాపారం ఆరంభించినది. ఈ సంస్థయొక్క అనుమతిపొందిన, చందా చేయబడిన, చెల్లింపబడిన మూలధనము రు. 20,00,000/-లు. ఈ బ్యాంకు ప్రకటన స్థలాంతరమున కానవచ్చును.

యుద్ధ పరిస్థితులవలన ఆండ్రూస్ లివర్‌సాల్టు ప్రస్తుతం దొరకకపోవడం శోచనీయమైన విషయం. అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడిన వెంటనే అది దొరుకుతుంది.

మలబంధంతో బాధపడేవారికి ఇప్పటికి విమోచనం కలిగింది

శ్రేయస్కరమైన సాధనం
పర్గో-లాక్సు
తీపి గానుండు అమెరికన్ విశేషవారి చిట్టలు.
ఏజంట్లు లేనిచోట ఏజంట్లు కావలెను.
DAWN & CO., KALBADEVI, BOMBAY 2.

గొప్ప తరగతి గడియారాలు తక్కువ ధరలకు

గడియారాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయినా—మేము చవకధరలకే అమ్ముచున్నాము. ఖచ్చితమైన కాలం చూపును. 5 సం॥ లు గ్యారంటీ క్రోమియం కేసు విస్తువాచి రూ. 16-8-0 గోల్డ్ రూ. 18-8-0. లేడీసైజు రూ. 20/-రోల్డు గోల్డు రూ. 25/- శ్రేష్టమైనది. 4 జాయలు గలది రూ. 35/- రోల్డు గోల్డు, 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- వేరుకి ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

టి. సి. యస్. గోల్డెన్ మెటల్ సినిలోలకులు



జత 1 కి రు. 3/- 12 జతలవరకు. వి. పి. చార్జి 10 అ.
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు,
గోపులారి బిల్డింగ్సు, బెజవాడ.

లివర్జన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ లివరుచేయు విధానను ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలము నిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలువెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

GPR. 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

అరవింద

వస్త్రములు ధరించుటకు నాజూకైనవి
అవి భారతీయ వస్త్రములలో
ప్రఖ్యాతి చెందినవి

చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు, క్రేప్స్, పాప్లిన్లు, వైన్‌సూక్సు, లాన్స్, మల్లులు, డోరియాలు, వాయల్సు మొదలైనవి.

కొనేటప్పుడు ఈ మార్కు — గమనించండి

అరవిందమిల్సు లిమిటెడ్, మదరాసు.



కాలము, ప్రవాహము ఎవరికోసం ఆగవు

జీవితభీమాలో, కాలం గడిచిందంటే రూపాయలు, అణాలు, పైసలు నష్టం అని అర్థం. మీరు యౌవ్వనవంతులుగా వుండి జేబులో డబ్బు ఆడేటప్పుడే జీవిత భీమాచేసికొనవలసిన సమయం. నేడే యూనియన్ లైఫ్‌తో పరిచయం చేసుకోండి!

యూనియన్ జీవితపాలిసీ నొకదానిని తీసుకుని మీ భుజాలమీది భారం తగ్గించుకొనండి. మా ప్రతినిధి మిమ్మల్ని సందర్శించి మీకు కావలసిన భోగట్టాను సంతోషపూర్వకముగా తెలుపును.

జే. ఎం. అఖానేగారు, మేనేజింగు డైరెక్టరు.

యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
(సామ్రాట్టులకు సామాన్యమానవులకు ఆక్కరకు వచ్చు కంపెని)
హెడ్ ఆఫీసు: ఫోర్టు, బాంబాయి.

బ్రాంచీలు:-సూరట్, బరోడ, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వార్, కొల్హాపూర్, నాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అమరావతి, జాంజిబార్. ఇండియా, సిలోను, బ్రిటిష్ యాస్టు ఆఫ్రికా అంతటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియంలేకుండ, శత్రువస్తాలనుండి రక్షణయొసంగును.

మద్రాసుప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను

బ్రాంచి కార్యదర్శికి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
9, ఆర్మీనియన్ వీధి, వై.ఎం.ఐ.ఏ. బిల్డింగు, :: :: మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.